01ATP06_01ATP06.qxd 06-12-2022 PM 10:39 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 07 డిసెంబర్ 2022 పేజీలు : 04

# వచ్చే ఎన్నికల్లో జెసి సోదరులకే ఛాన్స్

- తండ్రులే బరిలో దిగాలని చంద్రబాబు ఆదేశాలు..? - వేడెక్కుతున్న టీడీపీ రాజకీయాలు


జెసి దివాకర్‌రెడ్డి


జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే ఎన్నికల్లో జెసి సోదరులనే బరిలో దింపాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో అంతర్గతంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది. ఈ ఎన్నికలు హోరాహోరీగా జరగనున్నందున అనంతపురం పార్లమెంట్ నుంచి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి అసెంబ్లీ నుంచి జెసి ప్రభాకర్‌రెడ్డిని బరిలో దింపాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ఈ మేరకు జెసి సోదరులకు కూడా తెగేసి చెప్పినట్లు టీడీపీలో చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో కొడుకుల బదులు తండ్రులను బరిలోకి దింపితేనే బాగుంటుందని టీడీపీ విజయావకాశాలు మెరుగవుతాయని టీడీపీ అంతర్గత సర్వేల్లో వచ్చిందని ఆ మేరకు జెసి సోదరులనే వచ్చే ఎన్నికల్లో బరిలో దింపి వైసీపీ తడాఖా చూడాలని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు యోచిస్తున్నట్లు తెలియవచ్చింది. 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ నుంచి టిడిపి అభ్యర్థిగా జెసి పవన్‌రెడ్డి, తాడిపత్రి టిడిపి అభ్యర్థిగా జెసి అస్మిత్‌రెడ్డిలు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో తమ బదులు జెసిసోదరులు ఇద్దరు కొడుకులను బరిలో దించారు. యువకులుగా వారినే ప్రోత్సహించాలని ఇటు జెసిదివాకర్‌రెడ్డి, అటు జెసి ప్రభాకర్‌రెడ్డి నిర్ణయం తీసుకుని వారికి టికెట్లు వచ్చే విధంగా చేశారు. అయితే వైసీపీ గాలిలో 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య చేతిలో జెసి పవన్‌రెడ్డి ఓడిపోయారు. అదే విధంగా తాడిపత్రి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కేదిరెడ్డి పెద్దారెడ్డి చేతిలో జెసి అస్మిత్‌రెడ్డి ఓడిపోయారు. రాబోయే ఎన్నికల్లో కూడా తాడిపత్రి నుంచి జెసి అస్మిత్‌రెడ్డి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఆ మేరకు వీలును బట్టి తాడిపత్రి నియోజకవర్గంలో జెసి అస్మిత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో జెసి పవన్‌రెడ్డి అనంతపురం అర్బన్ లేదా అనంతపురం పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని ఆశించారు. వచ్చే ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని జెసి పవన్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. అనంతపురం కేంద్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. అయితే కొద్ది కాలంగా జెసి పవన్‌రెడ్డి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. జెసి పవన్‌రెడ్డి వర్గంకూడా కార్యకలాపాలు సన్నగిల్లాయి. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు జెసి పవన్‌రెడ్డిని పిలిపించుకుని అనంతపురం అర్బన్‌లో మీరు జోక్యం చేసుకోవద్దండి, మీకు అండగా నేనుంటాను పార్టీ తరుపున మీకు ఏం చేయాలో నాకు తెలుసు అంటూ చెప్పడం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో జెసి పవన్‌రెడ్డి మిన్నకుండిపోయినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. జెసి దివాకర్‌రెడ్డికి కూడా ఇదే తరహాలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నచ్చజెప్పడం వల్ల విలేకర్ల సమావేశాలకు, పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దతగా ఉన్నారు. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి అప్పుడప్పుడు తాడిపత్రి నియోజకవర్గంలో పర్యటించడం మినహా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనడం లేదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో జెసి పవన్‌రెడ్డి రాజకీయాలకు దూరంగాఉండటం చర్చనీయాశంగా మారింది. రాబోయే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తాడో.. లేక పోటీ చేయడో అన్నది చర్చనీయాంశంగా మారింది. తాజాగా టీడీపీలో జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అనంతపురం లోక్ సభ నుంచి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గం నుంచి జెసి ప్రభాకర్‌రెడ్డి బరిలో దింపేందుకే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఓ నిర్ణయానికి వచ్చాడని ప్రచారం సాగుతోంది. ఇదే నిజమైతే తాడిపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డికి పోటీగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసీపీ తరుపున బరిలో దిగే అవకాశం ఉంది. టీడీపీ అభ్యర్థిగా జెసి దివాకర్‌రెడ్డి బరిలో దిగితే వైసీపీ అభ్యర్థిగా ఎవరిని బరిలోకి దింపుతారన్నది ఇప్పుడే చెప్పలేం. అనంతపురం ఎంపిగా ఉన్న తలారి రంగయ్య కళ్యాణదుర్గం లేదా గుంతకల్లు ఎమెల్యే స్థానానికి పోటీ చేయాలని వైసీపీ టికెట్టు ఆశిస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థిగా అనంతపురం పార్లమెంట్‌కు ఎవరుంటారన్నది తేలాల్సి ఉంది. అనంతపురం పార్లమెంట్‌కు 2019లో తలారి రంగయ్య(వైసీపీ), 2014లో జెసి దివాకర్‌రెడ్డి(టిడిపి), 2009లో అనంత వెంకటరామిరెడ్డి (కాంగ్రెస్), 2004లో అనంత వెంకటరామిరెడ్డి (కాంగ్రెస్), 1999లో కాలవ శ్రీనివాసులు (టిడిపి), 1996లో అనంత వెంకటరామిరెడ్డి (కాంగ్రెస్), 1991లో అనంత వెంకటరెడ్డి (కాంగ్రెస్), 1989లో అనంత వెంకటరెడ్డి (కాంగ్రెస్), 1984లో డి.నారాయణస్వామి(టిడిపి) ఎంపిలుగా ఎన్నికయ్యారు.

# వైసీపీలో కాక లేపనున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన

- నాలుగు రోజులు అనంత జిల్లాలోనే మకాం
- రోజుకు రెండు నియోజకవర్గాల్లో పర్యటన
- పార్టీ బలోపేతానికి చర్యలు
- అభ్యర్థుల ఎంపిక కోసమేనా..?

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ సీనియర్‌నేత, రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లాలో నాలుగు రోజులపాటు తిష్టవేయనున్నారు. నియోజకవర్గాల్లో తిరిగి పార్టీ బలోపేతంపై ఆరా తీయనున్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున పర్యటించనున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్ర క్యాబినెట్‌లోనే కీలకం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉంటారు. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 9వ తేదిన కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో, 10వ తేదిన గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లో, 11వ తేదిన తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోనూ, 12వ తేదిన రాప్తాడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలు నియోజకవర్గ పరిశీలకులతో కలిసి నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నారు. పార్టీలో చిన్న సమస్యను కూడా వదలకుండా ఫోకస్‌పెట్టేందుకు మంత్రి సన్నద్ధమవుతున్నారు. ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని రాజకీయంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టిడిపి, వైసీపీ అభ్యర్థుల ఎంపికకు సన్నద్ధం అవుతున్నాయి. ప్రభుత్వాన్ని ముందుగానే రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నట్లు ప్రచారం కూడా సాగుతోంది. ఈ పరిస్థితుల్లో ఇటు టీడీపీ, అటు వైసీపీ వివిధ సర్వే నివేదికలను ముందు పెట్టుకుని అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా రీజనల్ కోఆర్డినేటర్ హోదాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ బలోపేతం పేరుతో నియోజకవర్గాల వారీగా పర్యటిస్తున్నప్పటికీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల ఎంపికకు ఓ నివేదికను సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చే అవకాశం లేకపోలేదు. పార్టీ బలోపేతం కోసమే పర్యటిస్తున్నానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెబుతున్నప్పటికీ నియోజకవర్గాల్లో ప్రస్తుతం పార్టీ పరిస్థితి, ఎమ్మెల్యేల పనితీరుపై ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వైసీపీని ప్రజలకు మరింత దగ్గర చేశాయని, రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకే కృషి చేస్తున్నామని, ఇందులోభాగంగా రీజనల్ కోఆర్డినేటర్‌గా అనంతపురం జిల్లాపై ముందుగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు రోజులపాటు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు, ప్రతి నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసి వచ్చే ఎన్నికల్లో మరింత భారీ మెజార్టీతో విజయవం సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ పరంగా ఎటువంటి సమస్యలు మా దృష్టికి వచ్చినా, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు ఈ సమావేశాలకు హాజరై పార్టీ బలోపేతానికి మరింత శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వెల్లడించారు.



# నారా లోకేష్‌ను కలిసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి

- సేవకు మారుపేరైన మీరు టిడిపిలో ఉండటం గర్వకారణమన్న నారా లోకేష్
- కుట్టు శిక్షణా కేంద్రానికి నిప్పటించిన విషయమై చర్చ


నారా లోకేష్‌ను సత్కరిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.

**పామిడి, డిసెంబర్ 06 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి మంగళ వారం హైదరాబాద్‌లో ఆపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర మాజీ మంత్రి నారాలోకేష్‌ను కలిశారు. పెరుమాళ్ళ జీవానందరెడ్డి నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఆయనను సత్కరించారు. జిల్లాతో పాటు గుంతకల్లు నియోజకవర్గంలో పిజేఆర్ ట్రస్టు చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించగా మీరు చేస్తున్న సేవల గురించి నాకు తెలుసు నిరుపేదలను ఆదుకుంటూనే వారి ఆర్థికాభివృద్ధికి చేయూతను అందిస్తున్న మీరు టిడిపిలో ఉండటం గర్వకారణమని భవిష్యత్తులో మీ లక్ష్యం ఏమిటని నారా లోకేష్ అడిగినట్లు పెరుమాళ్ళ జీవానందరెడ్డి తెలిపారు. అనంతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తూ అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలను పూర్తిగా తగ్గించి శాంతియుత వాతావరణం రావాలని అందుకు చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని అందుకోసం మేము ఎలాంటి త్యాగాలకైనా సిద్దపడి టిడిపి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలియజేశామన్నారు. నవంబర్ 11న గజరాంపల్లిలో వ్యాలీ గ్రీన్ గార్మెట్ టైలరింగ్ సెంటర్‌కు దుండగులు నిప్పంటిచటం రూ.లక్షల ఆస్థినష్టం జరగటం, వుంగనూరులో పార్టీ కార్యాలయంపై దాడులు జరిగిన సంఘటనలపై ట్విట్టర్ వేదికగా అధినేత చంద్రబాబునాయుడు స్పందించిన విషయం చర్చకు రాగా టైలరింగ్ సెంటర్ దగ్గం అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను ఆయనకు వివరించటం జరిగిందన్నారు. భవిష్యత్తు మనదే(టిడిపిదే)నని ట్రస్టు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే పార్టీ నిర్మాణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని టిడిపిలో మీకు మంచి భవిష్యత్తు ఉందని నారా లోకేష్ చెప్పినట్లు పెరుమాళ్ళ జీవానందరెడ్డి వెల్లడించారు.

# అర్బన్‌కు ధీటుగా రూరల్ పంచాయితీల అభివృద్ధి - ఎమ్మెల్యే

**అనంతపురం సిటీ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం అర్బన్‌కు ధీటుగా నియోజకవర్గం పరిధిలోని నాలుగు పంచాయితీలను అభివృద్ధి చేస్తున్నాని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరి స్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని భరసా కల్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనం త వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నారాయణపురం పంచాయితీ ఆవిర్భావం నుంచి గతంలో ఎన్నడూ జరగని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి సహకారంతో మూడేళ్ల పాలనలోనే కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముంగిట రోడ్లు, డ్రైనేజీలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి సుపరిపాలనను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుండటంతో ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పథకాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తుంటే.. ఓర్వలేని చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సంక్షేమ పథకాల మూలంగా రాష్ట్రం అప్పుల పా లు అవుతోందని విమర్శించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అయితే నేడు ప్రభుత్వ పథకాలను మేము అధికారంలోకి వస్తే కొనసాగిస్తామని చంద్రబాబు చెబుతున్నాడని కేవలం ఓట్ల కోసమే ప్రజలను మభ్యపెట్టేందుకు చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో సైతం మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వైసీపీ నతేలు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, బి.మధన్‌మో హన్‌రెడ్డి, బళ్లారి నాగేంద్రతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

**డి.హిరేహాళ్ డిసెంబరు 6 ప్రభాతవార్త**


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ అని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన సతీమణి రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు కాపు భారతి తో కలసి డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాలు తిరిగి భారత రాజ్యాంగ శిల్పి, అన్ని వ్యవస్థలకు రూపకల్పన చేసిన మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తిఅన్నారు. మన బిఆర్ అంబేద్కర్ సంఘ సంస్కర్త, ప్రముఖ న్యాయవాది అంతే కాకుండ ఆర్థిక శాస్త్రవేత్తని అంటరానితనం, కుల నిర్మూలన కోసం బాబా సాహేబ్ ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే తెలిపారు. మన అంబేద్కర్ స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎలాంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉందని కాపు చెప్పారు. అంటరాని వారుగా బావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగంచేస్తు సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అలాంటి వారిని ఇతర సామాజికవర్గాల వారు ఎంతో గౌరవిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎంఈఓ తిమ్మప్ప, ఎపిఓ ఓబులేసు, వైకాపా నాయకులు సింగాడి జగదీష్, వైస్ ఛైర్మెన్ కరిడి మల్లికార్జున, ఎరిస్వామి, సింగాడి మంజునాథ్, ఖాసీంపీర, కార్యదర్శి వెంటరమణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గం యువతకు
# ఉపాధి కల్పనే లక్ష్యం


భూమిని పరిశీలిస్తున్న బెస్తరపల్లి కృష్ణమూర్తి తదితరులు

- ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముందడుగు
- భూములు పరిశీలించిన పోస్‌పోల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్స్ ఆర్.కిరణ్, శశిరధ్‌లు
- మూడు దశల్లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు సన్నాహాలు
- ప్రభుత్వాల సహకారంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇండస్ట్రీ పార్కు తీసుకొస్తాం
- పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి కృష్ణమూర్తి

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో**

కర్ణాటక ప్రాంతానికి ఆనుకుని ఎలాంటి అభివృద్ధికి నోచుకోని ప్రాంతం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తానని బెస్తరపల్లి జికె.కష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ముందుగా పోస్‌పోల్ ప్రైవేట్ లిమిటెడ్‌డైరెక్టర్స్ ఆర్.కిరణ్, శశిధర్‌లు కంబదూరు మండలం నూతిమడుగు గ్రామం సమీపంలోని భూములను పరిశీలించారు. ఇండస్ట్రీయల్‌కు కావాల్సిన నీటి సదుపాయాన్ని కూడా చుట్టు పక్కల గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీబావి గ్రామం వద్ద భూములను పరిశీలించి రోడ్డు సౌకర్యం కూడా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నిత్యం కరువు కాటకాలతో అల్లాడిపోతున్న ప్రాంతం అని తెలిసిందని, చాలా వెనుకబడిందని జికె.కృష్ణమూర్తి తెలిపారన్నారు. అందుకోసమే.. ఇక్కడ ఇండస్ట్రీయల్ పార్కు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు ఒక్క అడుగు ముందుకేశామని, ఈ ప్రాంతంలో భూములు బాగున్నాయని, నీటి వసతి, రోడ్డు సౌకర్యం ఉండడంతో ఇండస్ట్రీయల్ తీసుకొచ్చేందుకు ఇంకా సులభం అవుతుందన్నారు. అందుకోసం చాలా నెలలు నుంచి కృష్ణమూర్తి మిగతా 2 లో



మాట్లాడుతున్న బెస్తరపల్లి కృష్ణమూర్తి

# మహిళను బండరాయితో మోది కడతేర్చిన కసాయిలు

- ఇంటి ముందుకు నీరు వస్తున్నాయన్న కారణంతో చెలరేగిన గొడవ

**కదిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

కదిరి మున్సిపల్ పరిధిలోని రాయచోటి రోడ్డులో కాపురం ఉంటున్న ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ తేపల్లి మనోజ్‌కుమార్ భార్య భూక్యా పద్మావతిబాయి(32)ని మంగళవారం ఇంటి పొరుగే కాపురం ఉంటున్న సొంత చిన్నాన్న కుమారుడ ప్రకాష్‌నాయక్, చిన్నాన్న వేమన్ననాయక్‌లు బండరాయితో మోది దారుణంగా హత్య చేసినట్లు కదిరి పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు పద్మావతిబాయి, వేమన్ననాయక్‌ల ఇరుకుటుంబాలు ఇరుగుపొరుగే కాపురం ఉంటున్నారన్నారు. వీరికి తరచూ ఇంటి వద్ద పాత్రలు కడిగే నీరు, బట్టలు ఉతికే నీరు ఇంటి ముందకు వస్తున్నాయన్న కారణాలతో ఇరువురికి తరచూ వివాదాలు, ఘర్షణలు జరిగేవన్నారు. అయితే మంగళవారం వారి ఇరువురి మధ్య తీవ్రవాదోపవాదాలు జరిగిన నేపథ్యంలో ప్రకాష్‌నాయక్ ఆవేశం కట్టలు తెంచుకుని ఒక్కసారిగా పద్మావతిపై దాడి చేసి బండరాయితో తలపై మోదాడు. దీంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం కాగా హుటాహుటిన చుట్టుపక్కల వారు కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ అమె తలకు కుట్లు వేసి అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ప్రస్తుతం హత్యచేసిన తండ్రికొడుకులు పరారీలో ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మధు వెల్లడించారు.


పద్మావతి(ఫైల్ ఫోటో)


దాడిలో గాయపడ్డ పద్మావతి

02ATP27_02ATP27.qxd 06-12-2022 PM 10:55 Page 1



## స్కూలు గేమ్స్ పోటీల్లో సత్తా చాటిన యాటకల్లు క్రీడాకారులు

### -రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం-ప్రభాతవార్త :** స్కూలు గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్వర్యంలో ఈనెల 1వ తేదిన పామిడి ఉన్నత పాఠశాల అవరణలో నిర్వహించిన అండర్-14 వాలీబాల్ విభాగంలో బాలబాలిక లకు నిర్వహించిన పోటీ ల్లో యాటకల్లు పాఠశాల విద్యార్థులు సత్తాచాటి రాష్ట్రస్థాయికి కూడా ఎంపికయ్యారని వ్యాయామో పాధ్యాయులు ఫణీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విజేతలయిన క్రీడాకారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజారి లలితమ్మ మాట్లాడు తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారని, కళ్యాణదుర్గం నియోజకవర్గం తరపున యాటకల్లు పాఠశాల క్రీడాకారులు పాల్గొని సత్తా చాటి మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్‌తోమ పాటు ట్రోఫీ కైవసం చేసుకున్నారన్నారు. ఇందులో భాగంగానే టోర్నమెంటులో అద్భుత ప్రతిభ కనబరచిన సంధ్య రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. అలాగే స్టాండ్‌బైగా జాహ్నవి, రక్షిత భవ్యలు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకబృందం పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## అంభేద్కర్ అశయాలు నెరవేర్చడం అందరి బాధ్యత

### -రాజ్యాంగ నిర్మాత అంభేద్కర్‌కు ఘనంగా నివాళి


అంభేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం-ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా॥అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం అందరి బాధ్యతని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. డా॥అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానక అంభేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సామాజిక అవార్డు గ్రహీత కిశోర్‌కుమార్, జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు లింగప్రసాద్, బిఎస్ఎన్ఎల్ ఎస్‌డిఓ నారాయణ, వైకాపా మాజీ మండల పార్టీ అధ్యక్షులు తిరుమల వెంకటేశులు, విశ్రాంత ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ సృష్టికర్త డా. బార్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో, అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్ర హం వద్ద కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌మాదినేని ఉమా మహేశ్వరనాయుడు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో, సమానత్వం, వివక్షలేనిది దేశ ప్రజలంతా జీవించేందుకు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ మహనీయుడు నిత్య స్మరణీయుడు, అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే నివాళి అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీరు చూపించిన అభిమానానికి కృతజ్ఞుతుడై ఉంటా..

### -ఉన్నం మారుతి చౌదరి


మాట్లాడుతున్న ఉన్నం మారుతి చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** మీరు చూపిచిన అభిమానానికి కృతజ్ఞుతుడై ఉంటా నని టీడీపీ యువతనేత ఉన్నం మారుతి చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం టీడీపీ కార్యాలయంలో టీడిపి యువనేత డా. ఉన్నం మారుతిచౌదరి జన్మదిన వేడుకలు టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుందుర్పి మండలం నుంచి రవి అనే అతను వైసీపీని వీడి తెలుగు దేశం పార్టీలోకి మారుతి చౌదరి కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - ఘనంగా అంబేద్కర్‌వర్ధంతి వేడుకలు


నివాళులు అర్పిస్తున్న జికె.కృష్ణమూర్తి తదితరులు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామచంద్ర, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తిప్పేనాయక్, ఆర్‌కె.రాజు, బేరిళ్లరాజు, తిప్పేస్వామి, లక్ష్మన్న, విజయ్. పార్వతయ్య, జికె యువ సేనా నాయకులు వీరేష్, పవన్, రాఘవేంద్ర, శేషులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ పేదింట్లో వెలిసిన దీపంలా భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక వేత్తగా, న్యాయ శాస్త్రవేత్తగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఇలాంటి మహానుభావులను స్మరింస్తూ.. వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జికె.యువ సేనా, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలన కోసం ఎంతో కృషి


నివాళులు అర్పిస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

**గుమ్మఘట్ట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంలో మంగళవారం డా. బిఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా గుమ్మ ఘట్టమండల కేంద్రంలోని అంబద్కేర్ విగ్రహానికి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, డీలర్ల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు మాట్లాడుతూ.. ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలోముఖ్యుడు మన అంబేద్కర్ అని భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసిన మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట రాజు తదితరులు మాట్లాడారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**లేపాక్షి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** మండల కేంద్రం లేపాక్షిలో వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ నారాయణ స్వామి, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయుడ న్నారు. వెనుకబడిన వర్గాల్లో జన్మించి ఆనాడు ఉన్నత వర్గాలతో అనేక కష్టాలను అనుభవించి దేశంలోనే ఉన్నత స్థాయికి ఎదిగిన అపరమేధావి అంబేద్కర్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, నాయకులు చలపతి, ప్రభాకర్, మురళిరెడ్డి, డీలర్ నరస, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో "రాష్ట్రానికి ఇదేం ఖర్మ"

**బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ" కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండల పరిధిలోని కృష్ణాపురం, గోపాల పురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ మంత్రి పల్లెకు ఘనంగా పూలమాలలతో స్వాగతంపలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ పల్లెకు స్వాగతంపలికారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి పల్లె మాట్లాడుతూ, రాష్ట్రానికి ఇదేం ఖర్మ అని, వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. వైకాపా ఎమ్మెల్యేలు పుట్టపర్తినియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలే తప్ప, అరాచకాలు, దౌర్జన్యాలు మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తుల సందడిలో కసాపురం శ్రీ నెట్టికంటుని ప్రాకారోత్సవం


భక్తాదుల నడుమ శ్రీ నెట్టికంటుని దేవాలయ ప్రాంగణంలో ప్రాకారోత్సవం

**గుంతకల్లు, డిసెంబర్ 06 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో మంగళవారంను పురస్కరించుకుని సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రాకారోత్స వం భక్తుల సందడిలో వైభవంగా జరిగింది. శ్రీవారి ప్రీతికరమైన వారం మంగళవారం ప్రతీతి కాగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఉదయం యధాప్రకారం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో శ్రీవారి మూలవరులను వైదిక పూజలతో అభిషేకాల అనంతరం వెండి కవచధారణతో విశేష పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి సాయంత్రం (రాత్రి) 7గంటల సమయంలో విశేష పుష్పములతో అలంకరించిన ప్రత్యేక పల్లకిపై శ్రీవారి ఉత్స వమూర్తిని ఉపస్థితింపచేసి వైదిక సాంప్రదాయపద్ధతిన పూజల నిర్వహణతో ఆలయం నుండి దేవాలయ ప్రాంగణం ప్రాకారోత్స వంను భక్తుల సందడితో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి మ్రొక్కులను తీర్చుకుంటూన్న భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

**గుంతకల్లు, డిసెంబర్ 06 ప్రభాతవార్త :** పట్టణంలో భారత రాజ్యాంగకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు పుష్పములతో నివాళులు అర్పిస్తూ ఘనంగా వేడుకలుగా జరుపుకున్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ అధికారులు సిబ్బందితోను, అధికారపార్టీ వైకాపా, బిజెపి, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం తదితర రాజకీయపార్టీల, వివిధప్రజాసంఘాలు ఆయా కార్యకర్తలతో వారివారి కార్యాలయాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు పూలమాలలను వేసి, పలువురు ఆయన విగ్రహం వద్ద పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## జయహో బీసీ మహాసభకు తరలిన వైసీపీ శ్రేణులు


జెండా ఊపి బస్సులను సాగనంపుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ

**ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఈనెల 7వ తేదీన విజయవాడలో వైసీపీ ఆధ్వర్యం లో జరుగనున్న జయహో బీసీ మహాసభకు ఉరవకొండ నుండి వైసీపీ బీసీ నాయకులు భారీగా తరలివెళ్లారు. మంగళవారం పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద నుండి 4 బస్సుల్లో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి నేతృత్వంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వై. ఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వ, పార్టీ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు.

## అయ్యప్పస్వాములకు అన్నదానం


పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** గోరంట్ల మేజర్ పం చాయతీ ఉపసర్పంచు రాజారెడ్డి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకుని మంగళ వారం కోదండరామ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కోదండరామస్వామి ఆలయంలో అయ్యప్పసన్నిదానంలో అన్నపూర్ణ ఆదినారాయణ ఆధ్వర యంలో ఉపసర్పంచు రాజారెడ్డి, కుమారుడు శ్రీకాంత్‌రెడ్డిలు అయ్యప్పస్వాములకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు


అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సర్కిల్‌లో వున్న అంబేద్కర్ విగ్రహానికి వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. టిడిపి నియోజవక వర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ వర్గీయులు, రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ వర్గీయులు వేర్వేరుగా కర్నూల్‌రోడ్డు, గుంతకల్లు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. పెన్షనర్ల అసోసియేషన్ కార్యదర్శి కుళ్లాయిబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో, ఏపిటిఎఫ్, తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, చెర్లోపల్లిలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సుందర్‌రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరిగాయి.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం


అంబేద్కర్ చిత్రపటం వద్ద వందనం చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం గోరంట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఎదగాలనే లక్ష్యంతో ఆయన రచించిన రాజ్యాంగం మనం ఎప్పుడూ మరిచిపోరాదని ఆయన మన కోసం ఎంతో కృషి చేశారని ఈతరం వారికి ఆయన గురించి తెలపాల్సిన బాధ్యత మనందరిపై వుందని ఆయనను ఎల్లప్పుడు స్మరించుకోవాలన్నారు. అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రఘునాథగుప్తా, ఎంపిపి ప్రమీల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పోలీసుస్టేషన్ ఆవరణలో సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచు సరోజానాగేనాయక్, తహశీల్దార్ రంగనాయకులు, మహజన ఉద్యోగ సమైక్య రాష్ట్ర నాయకులు మధుసూదన్, అడ్వకేట్ తిప్పానాయక్, కాలేనాయక్, ఎంఆర్‌పిఎస్ నాయకులు వానవోలు నారాయణ, సైకిల్ నరసింహులు, ఎస్ఐ బాబు, పోలీసు సిబ్బంది, ఓబులేసు, ఓబులకుమార్, బాబు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల మహజన రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు, దళిత బహుజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

**కొత్తచెరువు, డిసెంబర్ 06, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగా నిర్మాత స్వర్గీయ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడులకలను మండల కేంద్రమైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో పెట్రోల్ బంకు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తొలుత వై. ఎస్. ఆర్. సిపి నాయకులు బిఆర్. అంబద్కేర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రపంచంలోనే అతిపెద్ద లఖిత రాజ్యాగాన్ని రూపొందించి అమలు పరచిన ఘనత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఇంతటి మహా యజ్ఞాన్ని దేశ ప్రజకోసం చేయడంతోనే నేడు మనం స్వేచ్ఛా స్వాతంత్రాలను అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ముద్దల భాస్కర్, రెడ్డప్ప రెడ్డి, వాల్మీకి శంకర్, గిరి, నాగరాజు, రామాంజి, వెంకటరాముడు, సుబ్బారావు, యల్లప్ప, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో...** మండల కేంద్రమైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిపై ఉన్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహంకు జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఆయన వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటిపడిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పూలశివ, మేడాపురం సల్లప్ప, పూల వెంకటేష్, టైలర్ రఘు, దొడ్డిగుంట నరేంద్ర, సోలంకలరాజు, ఓబిరెడ్డి, రాధాకృష్ణ, వినోద్, పవన్, మహేంద్ర పాల్గొన్నారు.

**హెచ్‌ఆర్‌సిసిఐ ఆధ్వర్యంలో...** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మానవహక్కుల పరిరక్షణ సంస్థ (హెచ్‌ఆర్‌సిసిఐ) ఛైర్మన్ రమనయ్య ఆదేశాల మేరకు కొత్తచెరువు మండల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహక్కుల గురించి అంబేద్కర్ చేసిన కృషిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కార్యదర్శి పాపన్న, కొత్తచెరువు మండల ఛైర్మన్ సాయి ప్రసాద్, వైస్ ఛైర్మన్ ఓబులేసు, నాగరాజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే టిట్కో గృహాలను అప్పగించండి


టిట్కో గృహాల వద్ద నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :** టిట్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు అప్పగించాలని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు టిట్కో గృహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం టిట్కో గృహాలను 80 శాతం పూర్తి చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంగృహాల నిర్మాణం నిలిపివేసి లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నదన్నారు. లబ్ధిదారులు డిపాజిట్లు చెల్లించి సంవత్సరాలు గడచినా సొంతింటి కల నెరవేరలేదన్నారు. వైఎస్ఆర్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పార్టీ నాయకులకు సంబంధించిన వారికి టిట్కో గృహాలను అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగనన్న కాలనీ పేరుతో ఏర్పాటు చేసిన కాలనీలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణం కొరకు రూ.1,80,000లు ఇస్తున్నారని, అది గృహ నిర్మాణానికి ఏమాత్రం సరిపోదన్నారు. ఒక్కొక్క గృహానికి రూ. 5లక్షలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉపాధ్యక్షులు కాటమయ్య, సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, సత్యసాయి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వేమనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, సిపిఐ నాయకులు గోవింద రెడ్డి, షెక్షావలి, రామచంద్ర, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన

**బుక్కపట్నం రూలర్, డిసెంబర్ 06, ప్రభాతవార్త**


ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గూని పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై సిఎఫ్ఎల్ సెంటర్ ఆద్వర్యంలో రైతు భరోసా కేంద్రం నందు బ్యాంకు సేవలపై మహిళలకు మంగళ వారం అవగాహన కల్పించారు. ఇందులో ప్రధానంగా బ్యాంకు లో అందించే పథకాలు, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, డిజిటల్ లావాదేవీలు, కిసాన్ క్రెడిట్ కార్డు, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, పిఎంఇజిపి, మహిళలు బ్యాంకు ద్వారా తీసుకునే రుణాలు, జీవనాపాధులు పెంచుకోవడం తదితర అంశాలపై కౌన్సిలర్ శివశంకర్ రెడ్డి, ఓంప్రసాద్‌లు తెలియజేశారు. రుణాలు సకాలంలో చెల్లిస్తే ప్రతి ఒక్కరికి సివిల్ స్కోర్ మెరుగ్గా ఉంటుందని, తద్వారా అధిక రుణాలు పొందడానికి అవకాశం ఉంటుందని తెలియజేవారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చర్ అధికారిని అన్నపూర్ణ, సిఎఫ్ఎల్ అధికారులు శివశంకర్ రెడ్డి, ఓంప్రసాద్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి జిల్లా సమగ్రశిక్ష రీ నోటిఫికేషన్ విడుదల

### -నోటిఫికేషన్‌లో కనిపించని ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పోస్టు

### -ఈ నోటిఫికేషన్‌లో కూడా మళ్ళీ 9 పోస్టులే

**కొత్తచెరువు, డిసెంబర్ 06, ప్రభాతవార్త :**

శ్రీసత్యసాయి జిల్లా సమగ్ర శిక్షలో ఖాళీగా ఉన్న 10 పోస్టులకు గాను ఇన్‌చార్జ్ డిఇఓ యు. మీనక్షి మగళవారం 9 పోస్టులకు రీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఇందులో ఇన్‌క్ల్యూజివ్ ఎడ్యుకేషన్ (ఐఇడి) కో-ఆర్డినేటర్, ఆల్టర్నేటివ్ స్కూలింగ్ (అలెస్కో) కోఆర్డినేటర్ సెక్టోరియల్ పోస్టులతో పాటు 7 అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు కలిపి మొత్తం 9 ఉన్నాయి. అసిస్టెంట్ ఇన్‌క్లూజింగ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ (ఎఎల్ఇడి), అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ కో ఆర్డినేటర్(ఎఎఎంఒ,(జి)), అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ కో-ఆర్డినేటర్ (ఎఎఎంఒ (యు)), అసిస్టెంట్ గర్ల్ ఛైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎజిసిడిఓ (ఓన్లీ ఉమెన్) పోస్టుల ఒక్కొక్కటి చొప్పున, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీర్ (ఎఎస్ఓ)పోస్టులు రెండు, అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ (ఎపిఓ) ఒక పోస్టు మొత్తం 9 పోస్టులను విడుదల చేసినట్లు డిఇఓ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోస్టులకు ఈ నెల 9వ తేది నుండి 12వ తేదిలోపు బుక్కపట్నంలో ఉన్న సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ పోస్టులకు శ్రీ సత్యసాయి జిల్లాలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, గతంలో సమగ్రశిక్షలో పని చేసి సస్పెండ్, సరెండర్ అయిన, వారు, 50 సంవత్సరాలు దాటిన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఒక పోస్టుకు ఒక దరఖాస్తు మాత్రమే అందజేయాలని, సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేయని దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందన్నారు. మరిన్న వివరాలకు వెబ్ సైట్‌ను సందర్శించాలన్నారు. కాగా, ఈ నోటిఫికేషన్‌లో ప్లానింగ్ కో ఆర్డినేటర్ పోస్టు లేకపోవడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రెండ సారి నోటిఫికేషన్ విడుదల చేసిన కూడా మరో మారు సదరు ప్లానింగ్ కో ఆర్డినేటర్ పోస్టును ఉద్దేశపూర్వకంగా తొలగించడం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

## మృతి చెందిన సత్యసాయి భక్తురాలికి అంత్యక్రియలు

**పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :**


అంత్యక్రియల నిమిత్తం లక్ష్మిదేవమ్మ మృతదేహాన్ని తీసుకెళుతున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో చిత్రావతి రోడ్డులోని గుంటూరు కాలనీ నందు గత కొన్ని సంవత్సరాలుగా నివాసముంటున్న లక్ష్మిదేవమ్మ(50) అనే మహిళ అనారోగ్యం కారణంగా మరణించడంతో ఆమె మృతదేహానికి మానవతా దృక్పథంతో ఖిద్మత్ ఎ ఖల్క్ వెల్ఫేర్ సొసైటి సభ్యులు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె భగవాన్ సత్యసాయి భక్తురాలిగా ఉంటూ ఇక్కడే నివాసముంటుడగా, ఆమెకు ఇక్కడ నా అనే వాళ్ళు ఎవరూ లేరు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ఖిద్మత్ ఎ ఖల్క్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు షామీర్, చాంద్, షాకీర్, అలీ, సాదిక్ తదితరులు అక్కడికి చేరుకొని, అమృతవాటర్ మారుతి వైకుంఠ రథంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ సేవలన్నీ పూర్తి ఉచితంగా అందిస్తున్నామని, అవసరమైన వారు షామీర్ సెల్ 96036515175 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## బాణాసంచా ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి


మృతి చెందిన వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)

**పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :**

ఇటీవల పుట్టపర్తి పట్టణంలో ఓ యువకుడి వివాహ వేడుకల్లో పేల్చిన బాణాసంచా ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతిచెందాడు. పుట్టపర్తి అర్బన్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి తెలిపిన మేరకు పట్టణానికి చెందిన ఓ యువకుడి వివాహ ఊరేగింపు వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ ఊరేగింపులో భాగంగా పట్టనంలోని ప్రధాన రహదారిపై వినూత్న రీతిలో బాణాసంచా కాలుస్తుండగా, అక్కడికి సమీపంలోని ఉన్న కర్ణాటక నాగేపల్లికి చెందిన వెంకటరెడ్డి అనే వ్యక్తి టపాసుల పేలుళ్ళ ధాటికి వెంకటరెడ్డితో పాటు కమ్మవారిపల్లికి చెందిన మరో యువకుడు గాయపడగా, ఇరువురిని చికిత్స నిమిత్తం బెంగుళూరుకు తరలించారు. అయితే కర్ణాటక నాగేపల్లికి చెందిన పిచ్చల వెంకటరెడ్డి చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం బెంగుళూరులోని విక్టోరియా ఆసుపత్రి నందు మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై పుట్టపర్తి అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

**బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్క విద్యార్థి దివంగతడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని బుక్కపట్నం కళాశాల ప్రిన్సిపాల్ మరియు తెలుగు విభాగ అధిపతి డాక్టర్ ఆర్. ఎన్. రవికుమార్ తెలియజేశారు. మంగళవారం డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. చరిత్ర అధ్యపకులు వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితచరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. చంద్రమోహన్, కళాశాల లైబ్రేరియన్ మరియు నోడల్ ఆఫీసర్ వెంకటేష్ ప్రసాద్, అధ్యాపకులు ఎం. సి. ఓబయ్య, దస్తగిరి, ఆదినారాయణ, ఆనంద్, నాగేంద్ర, రాజశేఖర్, భోధనేతర సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించేలా విద్యాబోధన ఉండాలి

## - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్



ప్రశ్నాపత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

గోరంట్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త
విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. మంగళవారం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠ శాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో 9,10 తరగతి చదువు తున్న విద్యార్థు లు బాగా చదువు కోవాలని చేతివ్రాతను మరింత పెంపొందించుకోవాలన్నారు. ఇప్పటి నుండి బాగా చదివితే భవిష్య త్తు లో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే అవకా శం వుంటుందన్నారు. ప్రైవే టు పాఠశాలల కంటే ప్రభుత్వం పాఠశా లలే ఎంతో మెరుగ్గా వున్నా యని ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యాలు కలిగిన క్వాలి ఫైడ్ ఉపాధ్యాయులు వున్నారన్నారు. 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాయా లన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్‌ని కూడా బాగా నేర్చుకోవాలని, పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు ఉపయోగపడుతుందన్నారు. తెలుగుతో పాటు ఇతర భాష ల పై కూడా అంతే పట్టు వుండాలన్నారు. విద్యార్థులు నైపుణ్యాలు పెంపొం దించేలా విద్యా బోధన వుండాలని ఉపాధ్యా యులకు సూచిం చారు. ఎస్ఎ2 పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రా న్ని పరిశీలించి తల్లిదండ్రుల సంతకాలతో జవాదు పత్రాలను తీసుక రావాలని విద్యార్థులకు సూచించారు. చేతిరాతలో ప్రతిభ చూపిన 10 వ తరగతి విద్యా ర్థిని నిశితబానును జిల్లా కలెక్టర్ అభినందిచి విద్యార్థిని నైపు ణ్యాలు ఏవిధంగా వున్నాయి అన్నదానిపై ఆరా తీశారు. ఈ కార్యక్ర మంలో ఇన్‌చార్జ్ డిఇఒ మీనాక్షి, పాఠశాల ఇన్‌చార్జ్ మంజుల, ప్రధానోపా ధ్యాయు లు మంజుల, ఉపాధ్యాయులు శైలజ, కాంతామణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంధ సేవా దృక్పథంతో ఏర్పడినదే హోంగార్డు వ్యవస్థ

## -జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ - ఘనంగా హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్



60 హోంగార్డు వారోత్సవాల సందర్భంగా ప్రసంగిస్తున్న ఎస్‌పి

పుట్టపర్తి, డిసెంబర్ 06, ప్రభాతవార్త
స్వచ్ఛంధ సేవా దృక్పథంతో ఏర్పడిందే హోంగార్డు వ్యవస్థ అని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పేర్కొ న్నారు. మంగళవారం శ్రీసత్యసాయిజిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సిరసాని హిల్స్ పరేడ్ మైదానంలో 60వ హోంగార్డు ఆవిర్భావ దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ గౌరవవం దనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల లో విజేతలైన వారికి, హోంగార్డు విధుల్లో ప్రతిభ కనబరచిన వారికి బహు మతులు, మెమెంటోలను అందజేశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, 1963, డిసెంబర్ 06వ తేదిన ఈ వ్యవస్థ బాధ్యతా యుతమైన భారత పౌరులు సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయుట కొరకు పురుడు పోసుకుం దన్నారు. ఈ వ్యవస్థ స్వచ్ఛంధ సేవా దృక్పథంతో ఏర్ప డిన కమ్యు నిటీ పోలిసింగ్‌లో ఒక భాగమని, హోంగార్డులు ప్రజలకు పోలీసులకు వారధు లుగా పనిచేయాలన్నారు. హోంగార్డులు పోలీసులతో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. హోంగార్డు రాష్ట్రంలో ప్రకృతి వైపరిత్యాలు సంబవించి నప్పుడు పండుగలు, వివిఐపి, వివిఐపిల పర్యటనలలో పోలీసులకు వారి యొ క్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ సం దర్భంగా నిర్వహించిన పరేడ్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం వారి కొరకు శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ శాఖ మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం హోంగా ర్డులుగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఇరువురు హోంగార్డుల కుటుంబ సభ్యులకు చెరో రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహా యం అందించడంతో పాటు వారి కుటుంబంలో ఒకరిని హోంగార్డుగా నియమించారు.

# రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే.. !

## - రైతన్నలపై వైసీపీ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు - టిడిపి నేత పిజెఆర్



మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో
రైతుల ఆత్మహత్యలు వైసీపీ ప్రభుత్వ హత్యలే అని రైతన్నలపై వైసీపీ ప్రభుత్వం ఎందుకు అంత చిన్న చూపు చూస్తుందని పెరుమాళ్ల జీవానం దరెడ్డి ధ్వజమెత్తారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం లచ్చునుపల్లి గ్రామానికి చెందిన చెన్నప్ప (38) అనే రైతు అప్పుల బాధ తాళలేక ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఇది ఆత్మ హత్య కాదు ప్రభుత్వ హత్య అన్నారు. రైతన్నలను ఆదుకుంటామని జగన్ మోహన్‌రెడ్డి ముద్దులు పెట్టుకుంటూ పాదయాత్ర చేస్తూ ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయి రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు ఇస్తూ రైతన్నలను మోసం చేస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి పంటలు లేక ఉన్న పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకుంటే వైసీపీ ప్రభుత ం మాత్రం రాష్ట్రంలో రైతులు ఆదుకున్న జిల్లా అన ంతపురం జిల్లా మొదటి స్థానం ఉం టుందంటున్నారు. ఆత్మహత్యలలో మొద టి స్థానం ఉంది అని గ్రహించలేక పోతు న్నారు. చెన్నప్ప అనే రైతు ఐదు బోర్లు వేసి అప్పులు ఎక్కువ అవ్వడంతో ఆత్మ హత్య చేసుకుంటుంటే జగన్ మాత్రం రైతుల కళ్లల్లో జలకల అం టూ బోర్లు వేస్తున్నామన్నారు. రైతులకు కన్నీళ్లు మిగు లుతంటే జలకల ఎక్కడ ఉందంటున్నారు. బ్లూ పేపర్‌లో మాత్రం రైతులను ఆదుకున్న జగన్ అనడం పేపర్‌లోనే ఉంటుంది కానీ వాస్తవాలలో ఉండదన్నారు. ఇంటి పెద్ద రైతు చనిపోవడంతో రైతు భార్యనిపిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు మృతి చెందడంతో గ్రామమంతా శోక సంద్రంలో మునిగిపోయింది.

# అంతరాష్ట్ర సరిహద్దులు, జిల్లాలలోని ఎక్సైజ్ చెక్‌పోస్టులలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలి - సెబ్ అధికారి కె.వి.రామకృష్ణప్రసాద్



సెబ్ అధికారులతో సమీక్షిస్తున్న ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్

పుట్టపర్తి, డిసెంబర్ 06, ప్రభాతవార్త
శ్రీసత్యసాయిజిల్లా అంతరాష్ట్ర సరిహద్దులు మరియు జిల్లాలోని వివిద ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ చెక్‌పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి కె.వి.రామ కృష్ణప్రసాద్ సెబ్ అధికారులకు సూచించారు. మంగళవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు సెబ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాటుసా రా జోలికి వెళ్ళకుండా వాటి వల్ల ఏర్పడే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగా హనకల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాల లిక్కర్, ఎ.పి.లిక్కర్, నాటు రాసా, ఇసుక, గేమింగ్ కేసులపై స్టేషన్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నాటు సారా ప్రభావం తగ్గుముఖం పట్టిందని, అయినప్పటికీ నిఘాను కొనసాగించాలన్నారు. ఎన్‌డిపిఎల్, డిపిఎల్ కేసుల్లో అరెస్ట్ కాని నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేసుల ఛేధింపు పెరగాలన్నారు. గుట్కా కేసులపై స్టే ఉన్న కా రణంగా ఎక్కడా గుట్కా కేసు లను నమోదు చేయరాదని, ఇ తర రాష్ట్రాల నుండి లిక్కర్ అ క్రమంగా ప్రవేశించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. పా తనే రస్తులు కళ్ళా నేరాలకు ఒడిగ డితే కేసులతో పాటు బైండో వర్లు చేయాలని, తరచూ నేరా లకు పాల్పడేవారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేశా మని, అలాంటి వారికి కౌన్సి లింగ్ చేపట్టాలన్నారు. ఇసుక అక్ర మ రవాణా కట్టడికి సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికు మార్ జిల్లాలోని సెబ్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట



నూతన ఆర్‌టిసి బస్సును స్టార్ట్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త
పుట్టపర్తి-కదిరికి నూతనంగా ఏర్పాటు చేసిన రెండు బస్సులను మంగళవారం పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రారంభి ంచారు. ఈ మేరకు పుట్టపర్తి ఆర్‌టిసి డిపో నందు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, నూతన బస్సు ల స్టీరింగ్ సీట్‌పై కూర్చొని బస్సులను స్టార్ట్ చేసి ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైనందున ఎన్నో పనుల నిమిత్తం జిల్లా నలు మూలల నుండి ప్రజలు పుట్టపర్తికి విచ్చేస్తుంటారని, కావున పుట్టపర్తి డిపో నుండి బస్సు సర్వీసులను పెంచవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా ప్రజారవాణ అధికారి టి.మధుసూధన్, డిపో మేనేజర్ ఇనా యతుల్లా, ఎస్‌టిఐఎస్. పెద్దన్న, ఇతర ప్రజాప్రతి నిధులు, అన్ని యూని యన్ల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# 132 కెవి లైన్, ఇహెచ్‌టి టవర్‌ల ఏర్పాటుకు స్థలాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబరన 06, ప్రభాతవార్త ప్రతినిధి:
శ్రీసత్యసాయి జిల్లా నందు కొత్తగా ఏర్పాటు చేయనున్న 132 కెవి లైన్, టవర్ల కొరకు అవసరమైన స్థలాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిల్లాలో నూతనంగా 132 లైన్లు, ఇహెచ్‌టి టవర్‌లైన్ల ఏర్పాటునేపథ్యంలో చెల్లించాల్సి న నష్టపరిహారం కొరకు సంబంధిత అధికారులతో కలెక్టర్ జిల్లా సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ తదితరులతోకలసి సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని కదిరి నుండి ముదిగుబ్బ వరకు 132 కెవి లైన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. కదిరి మండలం కుటాగుళ్ళ, ఎర్రదొడ్డి, చిప్పలమడుగు, పట్నం, గ్రామాల్లో ముది గుబ్బ మండలం ములకవేముల, నాగిరెడ్డిపల్లి, గ్రామాల పరిధిలో, ధర్మవరం మండలంలోని ధర్మవరం, కునుతూరు, చిగిచెర్ల తదితర గ్రామాల పరిదిలో 132 కె.వి. లైన్ టవర్ వేసినందుకు సంబంధిత స్థలానికి నష్టపరి హారం అందించే విషయమై త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు తిప్పేంద్రనాయక్, రాఘవేంద్ర, ట్రాన్స్‌కో ఎస్ఇ శ్రీధర్, డిఇఇ ఉమామహేశ్వర్ రావు, జిల్లా రిజిస్ట్రార్ కృష్ణకుమారి, వ్యవ సాయ శాఖ జెడి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అఅధికారి చంద్రశేఖర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి మన జగనన్న : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## - అట్టహాసంగా శింగనమల నియోజకవర్గంలో 59వ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

శింగనమల, డిసెంబర్ 6 ప్రభాతవార్త
పేదల పాలిటి పెన్నిధి మన జగనన్న అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శింగనమల మం డలం శివపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న సంక్షేమ పథకాలతో ఎంతో మంది పేదలకు మేలు జరుగుతో ందని అన్నారు. తమ పిల్లల్ని స్కూలుకు పంపిస్తూ చక్కగా చదివించుకుంటూ ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన లబ్దిదారు నారాయణరెడ్డి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం లోఎంపిపి,జడ్పిటిసి, సింగిల్ విండో ప్రెసిడెంట్, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల కన్వీనర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా వైసిపి ప్రభుత్వం

## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి




జీతాలు పెంచడంతో ముఖ్యమంత్రి జగన్‌కు, ఎమ్మెల్యే దుద్దుకుంటకు కృతజ్ఞతలు తెలుపుతన్న సిబ్బంది

పుట్టపర్తి, డిసెంబర్ 06, ప్రభాతవార్త
అన్ని వర్గాల ప్రజలకు అండగా వైసిపి ప్రభుత్వం సంక్షేమ పాలన అంది స్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శ్రీ సత్యసాయి జిల్లా ఎపిఎస్‌బిసిఎల్ ఉద్యోగులు సిఎం జగన్‌కు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాల్లో పనిచేసే సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్ సిబ్బంది జీతాలను 28 శాతం పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లా డుతూ, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. తక్కువ జీతాలకు పనిచేసే ఎపిఎస్‌బిసిఎల్ ఉద్యోగులకు ఒకేసారి రూ.4000 జీతం పెరిగే నిర్ణయం తీసుకోవడం హర్షిం చదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరినీ దృష్టిలో ఉంచు కొని ఇచ్చిన హామీ లను కాకుండా అవసరాన్ని బట్టి సంక్షేమ ఫలాలు అందిం చడం సిఎం దూర దృష్టికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌బిసిఎల్ ఉద్యోగులు, సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి



నివాళులు అర్పిస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం, డిసెంబర్ 6 ప్రభాతవార్త
భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరిం చుకుని స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నివాళులు అర్పించారు. జిల్లాఎస్పీ పక్కీరప్ప ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హను మంతులు డా.బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ఔన త్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసి నమహోన్నత వ్యక్తి అన్నారు. డా.బిఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ శివ రాము డు, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్, మగ్బూల్, బాలాజీ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డంనాగేపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



కార్యక్రమంలో పాల్గొన్న ఆలం నరసానాయుడు, నాయకులు

నార్పల రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త
మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామంలో 5వ రోజు మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తోందన్నారు. దీంతో రాష్ట్రంలో ప్రజలందరూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అవినీతి గురించి ఇంటింటికి తెలియచేశారు. ప్రతి గడపలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరవస్తువుల ధరలు, లభించని ఇసుక, పెరిగిన సిమెంట్ పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ ధరలు, ఇష్టానుసారంగా పెంచిన కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలను పెంచడం పరిశీలిస్తే వైసిపి దుర్మార్గపు పాలన అర్థమవు తోందని ఆయన తెలియచే శారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్, ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పం చులు, గడ్డంనాగేపల్లి సర్ప ంచు నాగప్ప, బాల య్య, రమేష్, ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సత్యనారాయణస్వామి జయంతి మహోత్సవాలు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త
స్వస్థిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం మార్గశిర మాసము శుద్ధ పౌర్ణమి ఈ నెల 7న బుధవారం శ్రీ సత్యనారాయణస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అధ్యక్షులు అక్కిశెట్టి బి.జయ రాముడు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 6గంటలకు పంచామృతాభిషేకము, అష్టోత్తర శతనామ పూజ,ప్రత్యేక అల ంకరణ, ఉదయం 9 గంటలకు శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతా లు తదుపరి స్వామివారి కళ్యాణము, మధ్యాహ్నం 12:30 గంటలకు మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, అన్నదానం, సాయంత్రం 6:30గ ంటలకు ప్రాకారోత్స వం నిర్వహించడం జరుగుతుందని అందులో పేర్కొన్నా రు. భక్తాదులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ లక్ష్మి సత్యనారాయణస్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# శింగనమల కెజిబివి ఘటనలో నలుగురు టెర్మినేషన్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త
శింగనమల కెజిబివిలో ఇటీవల జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో మంగళవారం నలుగురిని టెర్మినేషన్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమగ్ర శిక్ష ఏపిసి కె.తిలక్ విద్యా సాగర్ తెలిపారు. అందులో ఎస్ఓ శ్రీలక్ష్మి, సోషల్ సిఆర్‌టి దిల్ రుబా, కుక్ చంద్రకళ, అసిస్టెంట్ క ఉక్ నాగమునెమ్మ ఉన్నారని తెలిపారు.

# ప్రశాంతంగా ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా సమగ్ర శిక్షలోఖాళీగా ఉన్న నాలుగు పోస్టులకు మంగళవారం సాయంత్రం జిల్లా సమగ్ర శిక్ష కార్యాల యంలో జాయింట్ కలెక్టర కేతన్‌గార్గ్, ఇన్‌చార్జ్ డిఇఓ ఎం.వెంకటకృష్ణారెడ్డి, డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, సమగ్ర శిక్ష ఏపిసి కె.తిలక్ విద్యా సాగర్ కలిసి ఇంటర్వ్యూ లు నిర్వహించారు. మొత్తం 14 మంది అభ్యర్థులలో 11 మంది మాత్రమే హాజరయ్యారు. మిగిలిన ముగ్గురు గైర్హాజరయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో నియామక ఉత్తర్వులు అందజేయనున్నారు.

# నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించచండి

## - ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి



వెన్నపూస రవీంద్రారెడ్డి

అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో
నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండని ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఓటరు మహాశయులను అభ్యర్తించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌సిపి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఇంకనూ ఎవరైనా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోని యెడల లేదా సరైన వివరాలు లేకపోయిన కారణంతో తమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు తిరస్కరణ కాబడిన యెడల తిరిగి మరల ఆఖరు తేది ఈ నెల డిసెంబర్ 9లోగా నమోదు చేసుకోవాలెనన్నారు. కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉంది. కావున పట్టభద్రులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవిచేశారు.

# నియోజకవర్గం యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

( మొదటి పేజీ తరువాయి ) మా ప్రాంతంలో ఇండస్ట్రీయల్ ఏర్పాటు చేయాలని కోరుతూన్నరని, మేము ఫారెన్ ఇన్వెస్టర్స్‌ను ఒప్పించి ఇక్కడ పరిశ్రమలు పెట్టేందుకు ఒప్పించామన్నారు. ఫోస్‌పోల్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం సహకారంతో మూడు దశల్లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రెండో దశలో భూ సేకరణ, మూడో దశల్లో కొరియన్, కెనిడియన్ దేశాల వారితో ప్రజలకు అవసరమయ్యే పరిశ్రమలు అగ్రికల్చర్ ఇండస్ట్రీ, మెడికల్ ఎక్యుప్‌మెంట్, అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ, మెడికల్ ఎక్యూప్‌మెంట్ ఇండస్ట్రీ, ఎలక్ట్రికల్ వెహికల్స్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒకే దగ్గర 2వేల ఎకరాఉల అవసరం లేదని 2.5 వందల ఎకరాలు ఉన్నా పర్లేదు అన్నారు. తద్వారా ఒక్కొక్క పరిశ్రమ ఇక్కడికి వచ్చేలా చూస్తామన్నారు.
**బెస్తరవల్లి జికె.కృష్ణమూర్తి మాట్లాడుతూ..** నా ప్రాతంలో ఉపాధి కోసం కర్ణాటక ప్రాంతం వలస వెళ్లి కుటుంబ పోషణ చేస్తున్నారని, పరిశ్రమలు ఏర్పాటు అయితే నా ప్రాంతం యువత ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి నియోజకవర్గం ప్రజల సహకారం ముఖ్యంగా ప్రభుత్వాల సహకారం అవసరం అన్నారు. ప్రభుత్వం అనుమతులు తీసుకునే ఇండస్ట్రీయల్ పారు ఉక ఏర్పాటు చేస్తామన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేద్దామన్నారు. ఇది మరో రెండు మూడు దశలు ఉంటుందని,రెండో దశలో భూ సేకరణతో ప్రారంభం అవుతుందన్నారు. మూడో దశలో కంపెనీ ఏర్పాటుకు భూమి పూజ చేస్తామన్నారు. ఇవన్నీ జరగాలంటే ప్రజల సహకారం అందించాలని కోరారు. విమర్శకులకు ఒక్కటే చెబుతూన్నా.. వీలయితే మంచిని ప్రోత్స హించండి.. అంతే కానీ విమర్శించి అభివృద్ధిని అడ్డుకోవద్దండి అని కోరారు.